# కాచిగూడలో కారు జోరు..



ప్రచారంలో పాల్గొన్న అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్, కార్యకర్తలు, ప్రజలు

- **ప్రత్యర్థులకు దడ పుట్టిస్తున్న అభ్యర్థి కాలేరు వెంకటేశ్ పాదయాత్రలు**
- **ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలు**

కాచిగూడ, అక్టోబర్ 26 : అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా కారు దూసుకుపోతుంది. అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు బుధవారం ప్రజలు, యువకులు, మహిళలు బ్రహ్మరథం పడుతూ ఏకగ్రీవ తిర్మానాలతో ప్రచారంలో స్థానికులు పాల్గొనడం విశేషం. ఒక్క మాటలో చెప్పాలంటే నియోజకవర్గంలోని అన్ని పార్టీలకంటే బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో మొదటిస్థానంలో ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థికి డివిజన్‌లోని నింబోలిఅడ్డా, బండల్‌బస్తీ, మౌలానా ఆజాద్‌నగర్ తదితర ప్రాంతల్లోని ఏ బస్తీ, కాలనీకి వెళ్లిన మహిళలు, యువకులు మంగళహారతులతో బ్రహ్మరథం పడుతూ ఆదరిస్తున్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం అంబర్‌పేట అభ్యర్థి గెలుపు సులువుగా మారిందని మహిళలు, ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధిదారులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొంత మంది లబ్ధిదారులు కేసీఆర్ పుణ్యమా అంటూ గత ప్రభుత్వాల కంటే ప్రస్తుతం కడుపునిండా తింటూ, కంటినిండా నిద్ర పోతున్నామని వృద్ధులు, డబుల్ బెడ్రూమ్‌ల లబ్ధిదారులు అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌తో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని ఏ బస్తీకి వెళ్లినా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని వివిధ రూపల్లో అస్త్రంగా మారుస్తూ ప్రభుత్వం అమలు చేస్తు న్న అనేక సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. అదే విధంగా టీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ప్రజలందరితో మమేకమవుతూ ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తుండడంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఇతర పార్టీల కార్యకర్తలందరూ రాజకీయాలకు ఆతీతంగా బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొనడం పార్టీకి కొండంత బలం చేకూరింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్రభీష్మాదేవ్, సునీల్‌బిడ్లాన్, రవీందర్‌యాదవ్, డాక్టర్ శిరీషాయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సదానంద్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బి.కృష్ణాగౌడ్, ఎల్.రమేశ్, మహేశ్‌కుమార్, పట్లూరి సతీశ్, టి.పల్లవి, ప్రతిభ, సరిత, బబ్లూ, అశోక్, అంటోని, తుమ్మల నర్సింహారెడ్డి, యూసుఫొద్దీన్, మున్నాసింగ్, కిశోర్, బబ్బితో పాటు స్థానికులు పాల్గొన్నారు.



బస్తీకి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మంగళహారతి ఇస్తున్న మహిళ



కాచిగూడలో ప్రచారం నిర్వహిసుతన్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్

## ఈ నెల 30 వరకు ఓటు నమోదుకు అవకాశం

- **ఓటు హక్కు నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలి**
- **బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

గోల్నాక, అక్టోబర్ 26 : ఓటు హక్కు లేని వారు ఎలాంటి అసంతృప్తి చెందవద్దని , వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఈ నెల 30 వరకు ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు చిరునామా మార్పులకు ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తోందని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటు హక్కు లేని పౌరులు వినియోగించుకునేలా అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బూత్ కమీటీల సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి అలాంటి వాల్లను గుర్తించి ఓటు నమోదు చేసుకునేలా ప్రచారం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం గోల్నాక ఎస్‌కే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ బూతు స్థాయి కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూతు కమిటీలు ఇప్పటి నుంచే తమ పనిని ప్రారంభించాలని ఆయన సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన విజయాలతో పాటు సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో అమలు చేయబోయే తెల్లరేషన్ కార్డుదారులకు ఆరోగ్య బీమా, సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళలకు నెలకు రూ.3వేల జీవన భృతి, పేద కుటుంబాలకు రూ.4వందలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిధి రూ.15లక్షలకు పెంపు వంటి పథకాలను గడపగడపకూ వెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో గోల్నాక డివిజన్ బూతు కమిటీల సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గోల్నాక డివిజన్ బూతు కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

## ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి



ఆక్వాకేఫ్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న కాచిగూడ ఎస్సై మేఘన, సిబ్బంది

కాచిగూడ,అక్టోబర్ 26: అసెంబ్లీ ఎన్నికల నియమావళిని ప్రతి వాహనదారుడు కచ్చితంగా పాటించాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణ రాజు అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని అసెంబ్లీ పరిధిలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ ఉన్నాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై మేఘన ఆధ్వర్యంలో బర్కత్‌పుర చమాన్, నింబోలిఅడ్డా, ఆక్వాకేఫ్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కాచిగూడ రోడ్డుపై వెళ్తున్న ప్రతి వాహనాన్ని పోలీసులు ఆపి ముమ్మర తనిఖీలు చేపట్టారు. వ్యక్తిగతంగా రూ.50 వేలకు మించి వాహనాల్లో తీసుకెళ్లినా పోలీసులు ఆ నగదును స్వాధీనం చేసుకుని ఈసీ, ఐటీ అధికారులకు అప్పగిస్తామని ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

కాచిగూడ,అక్టోబర్ 26: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యమని బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం. వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం బర్కత్‌పుర డిపోలో ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు నేడు(శుక్రవారం)మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు సమస్యలు తలెత్తినా, సందేహాలు ఉన్నా నం. 9000406069కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సంస్థ అభివృద్ధికి కార్మికులు కృషి చేయాలి



డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతి చక్రం అవార్డులను అందజేసిన బర్కత్‌పుర డీఎం వేణుగోపాల్ తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 26: ఆర్టీసీ సంస్థను మరింతగా లాభాల బాటలో పయనించేందుకు ఆర్టీసీ ఉద్యోగులు కృషి చేసినప్పుడే సంస్థ మనుగడ సాధ్యమని బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ అన్నారు. సెప్టెంబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, కండక్టర్లకు గురువారం డిపోలో ప్రగతి చక్రం అవార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకుర్చడానికి విశేషంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాలనీ వాసుల అభిప్రాయం మేరకే ఎన్నికలు

అంబర్‌పేట, అక్టోబర్ 26: కాలనీలో ఉండే ఇండ్ల యజమానుల అభిప్రాయం మేరకు త్వరలోనే కాలనీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తామని నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు కాలనీ అడ్వయిజరీ కోర్ కమిటీ ప్రతినిధులు పి.వి. రవీందర్, కె.శంకర్, జెస్సీదాస్, సునీల్‌కుమార్, జి. విజయ్‌కుమార్, నర్సింగ్‌రావు తదితరులు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున కాలనీ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించలేదన్నారు. గతంలో ఉన్న కమిటీ మంచిగా పని చేసినందుకు కాలనీ కోర్ కమిటీ, అడ్వయిజరీ కమిటీ వాళ్లనే కొనసాగాలని చెప్పడం జరిగిందన్నారు. కాలనీలో ఉన్న కొందరు ఎన్నికలు నిర్వహించాలని కోరుతుండటంతో అసెంబ్లీ ఎన్నికల అనంతరం అందరి అభిప్రాయ సేకరణ జరిపి ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.